అగ్నిధార
http://www.agnidharanews.com
నిజాల నిప్పు కణిక

# రామగుండం నగర పాలక సంస్థ ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

**14, 15 తేదీల్లో అభ్యంతరాలు, సూచనలు స్వీకరణ**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేశారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ జె. అరుణ శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను ఈ నెల 14, 15 తేదీల్లో నగర పాలక సంస్థ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**సర్పంచ్ కృష్ణరెడ్డి కార్యదర్శి రమేష్ కి పత్రిక అందజేసిన కమిటీ సభ్యులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో ఈనెల 24,25,26,తేదీలలో నిర్వహించే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం లో పాల్గొనాలని సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి,కార్యదర్శి రమేష్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన చెన్నకేశవ స్వామి కమిటీ సభ్యులు, ఈ కార్యక్రమంలో,వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామానికి చెందిన కల్యాణం శివ తండ్రి తిరుపతయ్య ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ద్యాప నిఖిల్ రెడ్డి యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.

## మంచినీటి పైపులైను లీకేజీ పనులను ప్రారంభం

**సమస్యను పరిష్కరించిన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలంలోని పడకల్ గ్రామంలో మేజర్ మంచినీటి పైపులైను లీకేజీ పనులను గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. గత 5 సంవత్సరాల నుండి రైతు పొలం నుండి గ్రామ పంచాయతీ ద్వారా ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పైప్ లైన్ రెండు సంవత్సరాల నుండి లీకపోవడంతో దగ్గర ఉండి పైపు లైను పనులు ప్రారంభించిన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, పనులు పూర్తిచేసి ప్రజలకు తాగునీరు సమస్య లేకుండా మంచినీరు అందిస్తామనీ ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌ల ఆకస్మిక తనిఖీ

**జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాలను ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్‌లలో ఉన్న వైద్య పరికరాలు, మందులు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం భూమా నాగేందర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాల్లో గాయపడిన శతఘాతులకు తక్షణ వైద్యం అందించి, విలువైన ప్రాణాలను కాపాడేలా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. సేవల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే జిల్లా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీ ద్వారా 108 సేవల పనితీరును మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ జంపల కుమారస్వామి.108 సిబ్బంది పడదాం కుమార్. సురేష్. పూరెల్ల అఖిల్ షాగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగం ప్రమాదాలకు ప్రధాన కారణం

**తాండూర్‌లో రహదారి భద్రతా అవగాహన సదస్సు**

**అగ్నిధార న్యూస్ ,(తాండూర్),:** రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాల సంభావ్యత ఎక్కువవుతుందని, వాహనదారులు నిర్దేశిత వేగాన్ని తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ పేర్కొన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల అవగాహన కార్యక్రమాల భాగంగా, మంగళవారం తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, డీసీపీ ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే సమస్య రోడ్డు ప్రమాదాల ప్రధాన కారణమని, వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాల్సిన అవసరం ఉందని, మద్యం సేవించి వాహనం నడపరాదు అని తెలిపారు. అంతేకాక, 18 ఏళ్ల పైబడినవారు మాత్రమే వాహనాలు నడిపి డ్రైవింగ్ లైసెన్స్ పొందవలసిందని, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే సస్పెన్షన్ లేదా రద్దు జరగుఖ్ఖు1అ1 హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమాలు ఈ నెల 24వ తేదీ వరకు జిల్లాలో కొనసాగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, తాండూర్ మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో బాధితురాలి కుమార్తె స్వాతికి బెల్లంపల్లి శాసనసభ్యులు రూ.10,000/- మరియు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మరో రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ఉప్పల వెంకటేష్ జన్మదినం సందర్భంగా ముగ్గుల పోటీలు





**విజేతలకు బహుమతులు అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలం చరికొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మ దినం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి 3000, పట్టు చీరరెండవ బహుమతి 2000, పట్టు చీరమూడవ బహుమతి 1000, పట్టు చీర మిగితా ఆడపడుచులకు 5 చీరలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలికోట నరసింహ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లాలికోట జంగయ్య గౌడ్ మరియు సిద్ధమోని నరేష్ గౌడ్ గ్రామ సీనియర్ నాయకులు సాపా నరేష్,సాబర్, మేడ నర్సింహ,సంగెం శ్రీను, బాదం మహావీర, కాసాని దశరథం, సాప వెంకటయ్య, జంగయ్య,దర్గయ్య, మహేందర్ మరియు సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవ తో విద్యుత్ ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ ఓల్టేజి సమస్య కలదు. లో ఓల్టేజి సమస్య తో గ్రామంలో ప్రజలు వారి నివాసంలో లో ఓల్టేజ్ తో కరెంట్ సరిపడ లేక ఇబ్బంది పడ్డారు. గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవి గౌడ్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ సభ్యులు జిల్లెల్ల రాములు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో గ్రామంలో గతంలో ఉన్న 15 కె వి ట్రాన్స్ఫార్మర్స్ స్థానంలో నూతనంగా 25 కె వి ట్రాన్స్ఫార్మర్స్ ను బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్, ఉపసర్పంచ్ ఎముక రవి, గ్రామ కార్యదర్శి తిరుపతి గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు గుమ్మకొండ నాగమణి మహేందర్, తాడేం మౌనిక మల్లయ్య, డొక్కు చెన్నమ్మ జంగయ్య, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, నాయకులు మొక్తాల బాల్ జంగయ్య, వీరెడ్డి రాకేశ్ రెడ్డి, దార పాండు, కుమ్మరి శ్రీరాములు, గుమ్మకొండ జంగయ్య,పిప్పల్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## బండారి రాజవ్వ దశదినకర్మకు హాజరైన నాయకులు

## కుటుంబానికి భరోసా

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన బండారి సాంబమూర్తి మాతృమూర్తి రాజవ్వ గారి దశదినకర్మ కార్యక్రమానికి మంగళవారం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమతా ఫౌండేషన్ చైర్మన్, సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో మనోధైర్యంతో ముందుకు సాగాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాడి శంకర్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం “అరైవ్ అలైవ్”

**పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీసులు, రవాణా శాఖ, ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో “అరైవ్ అలైవ్ 2026” 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో, మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తాలో పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని గుర్తు చేశారు. పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టాలకు కారణమవుతుందని హెచ్చరించారు. ఆర్‌టీఓ పెద్దపల్లి కూడా వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఫిట్‌నెస్ క్రమం తప్పకుండా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనదారులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. అధికారులు, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

## మంత్రి సహకారంతో అభివృద్ధి నిధులు.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సహాయ సహకారాలు జూలపల్లి గ్రామానికి అభివృద్ధి పనులు మంజూరయ్యాయని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు తెలిపారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం కొరకు డైనింగ్ హాల్ ను స్థానిక సర్పంచ్ పోల్ దాసరి వనిత పోల్ దాసరి సాయికుమార్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తాను వినతిపత్రం సమర్పించగా పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఇందులో భాగంగా జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు 25 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులు డైనింగ్ హాల్ కు మరియు మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోల్ దాసరి వనితను సాయికుమార్ లను వార్డు సభ్యులను ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ ,సభ్యులు వేముల సత్యం ,బండి శంకర్, కాంగ్రెస్ నాయకుడు భూస తిరుపతి, అనబోయిన సదయ్య, బొజ్జ సతీష్, కామెర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి లో పారిశుద్ధ పనులు




**అగ్నిధార న్యూస్ కమన్పూర్** రెండవ రోజు ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా మల్లికార్జున్ నగర్ లో చొప్పరి భీమరాజు ఇంటి నుండి కుర్ర సారయ్యఇంటి వరకు జంగిల్ కటింగ్ డ్రైనేజ్ షెల్టు తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ పంచాయతి కార్యదర్శి అంబటి శంకర్ వార్డు సభ్యులు చొప్పరీ లక్ష్మి , వేముల సత్యనారాయణ, యుద్ధ మారి పద్మ, బండి శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## డిల్లీలో గణతంత్ర వేడుకలకు పెద్దపల్లి జిల్లా ఒగ్గు కళాకారుడు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నుండి 30 మంది ఒగ్గుడోలు కళాకారులకు ఆహ్వానం అందింది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన ఒగ్గుకథ ఒగ్గుడోలు కళాకారుడు బొప్పనపల్లి శివయ్య పాల్గొననున్నారు. ఢిల్లీ వెళ్లి అక్కడే 25 వరకు రిహార్సల్స్ చేసి 26న ఢిల్లీ కర్త వ్యపద్ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణతంత్ర వేడుకల్లో ప్రదర్శన ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతంలో మొదలైన వీరి ఒగ్గుడోలు విన్యాసం తొలిసారి ఢిల్లీ పరేడ్లో ఆకట్టుకోనుంది. 30 మంది ఒగ్గు కళాకారులు జనగాం జిల్లా మాణిక్యపురం గ్రామానికి చెందిన డాక్టర్ ఉస్తద్ బిస్మిల్లా ఖాన్, యువ పురస్కార్ అవార్డు గ్రహీత ఒగ్గు రవి నేతృత్వంలో 6 జిల్లాల నుండి ది బెస్ట్ కళాకారులను ఎంపిక చేశారు. ఇంత గొప్ప అవకాశం రావడం పట్ల శివయ్య అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు. వెన్నంటే ఉండి ముందుకు నడిపిస్తున్నటువంటి గురువులు డాక్టర్ ఒగ్గు రవి సాయిల్ల మల్లేశం కుంట సదయ్య బొప్పనపెల్లి ఐలయ్య అలాగే గ్రామ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా నియమించాలి

**కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు గుమ్మకొండ రాజు**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ చేస్తున్న గ్రూపు రాజకీయ వల్ల పార్టీ కి నష్టం జరిగే అవకాశం ఉందని మంగళవారం ప్రెస్ మీట్ లోబీఆర్ ఎస్ పార్టీ నాయకులు ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు గుమ్మ కొండ రాజు మాట్లాడుతూ.స్థానిక మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి మరియు ఆమనగల్ మున్సిపాలిటీ సమన్వయ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసుకొని కార్యక్రమానికి మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి సమాచారం ఇవ్వకుండా ఏర్పాటు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కు రేపు జరగబోయే మున్సిపల్ ఎలక్షన్ లో తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ గ్రూపు రాజకీయాల వల్ల పార్టీకి నష్టం చేయబోతుందన్నారు. కాబట్టి మాజీ ఎమ్మెల్యే కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ జైపాల్ యాదవ్ ఇకనైనా ఆమనగల్ మున్సిపాలిటీ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాలంటే ఉప్పల్ వెంకటేష్ కి ఆమనగల్ మున్సిపాలిటీ ఎలక్షన్ ఇంచార్జిగా నియమిస్తే ఆమనగల్ లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు. గ్రూపు రాజకీయాల వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. కాబట్టి మీరు అందరూ సమన్వయంతో ఉండి రాబోయే ఎలక్షన్ లో కల్వకుర్తి మరియు ఆమనగల్ మున్సిపల్ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని గుమ్మకొండ రాజు తెలిపారు. ఏర్పాటు చేసిన మీటింగ్ కు ఉప్పల వెంకటేష్ పక్కకు పెట్టి మీటింగ్ పెట్టడం ద్వారా గ్రూప్ రాజకీయాల వల్ల పార్టీ నష్టపోయే అవకాశం ఉంది ఈ యొక్క విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ లో ఉన్న ప్రతి ఒక్కరు సమన్వయంతో ఉండి ఎలక్షన్లో గెలుపొందాలని అన్నారు. ఈ విధంగా ముందుకు వెళ్లాలని ఆమనగల్ మున్సిపాలిటీ బీ ఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేసి వెంకటేష్ ను ఎలక్షన్ ఇన్చార్జిగా ప్రకటించి పార్టీని గెలిపించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అంతా పార్టీకి వెన్నుదండగా ఉండి గెలుపు దిశగా పనిచేస్తారు కాబట్టి సమన్వయ లోపలు లేకుండా పార్టీ ముందుకెళ్లాలని మా అందరి ముఖ్య ఉద్దేశం అని కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు గుమ్మకొండ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ఇంచార్జి ఎన్ ఎన్ ఆర్ జగన్, వరికుప్పల గణేష్, కిషోర్ నాయక్, జంతుక కిరణ్, కర్రే సుదర్శన్, లక్ష్మణ్ వస్పుల, ఇమ్మానుయేలు వస్పుల, వస్పుల విమలమ్మ, లలితమ్మ, అమ్మ అమృత, మంగమ్మ, శివ, ముజీద్, హాలీం, అఫ్రోజ్, హైమద్, బాల వర్షిత్, తదితరులు .

## శివసేన సేవా సమితి సభ్యుడు రక్తదానం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన శివసేన సేవా సమితి సభ్యుడు గీసగోని శ్రీనివాస్ కరీంనగర్ వేద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరీంనగర్ కు చెందిన వేముల రజితకు అత్యవసరంగా రక్తం అవసరం ఉండగా సదరు బాధిత కుటుంబ సభ్యులు శివసేన సేవా సమితి అధ్యక్షులు గన్నెవరపు రవిని సంప్రదించారు. ఈ మేరకు శ్రీనివాస్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రజిత కుటుంబ సభ్యులు శివసేన సేవా సమితి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీడలు శారీరక దృఢత్వాన్ని అందిస్తాయి

**క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న వి పి ఎల్ సీజన్ 1 క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తూ శారీరక దృఢత్వాన్ని అందిస్తాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిల సంజీవ కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ,3వార్డ్ మెంబర్ గుద్దటి కిష్టల్ ,6 వార్డ్ మెంబర్ మారేపల్లి శ్రీను ,9 వార్డ్ మెంబెర్ ముదికొండ రమేష్ అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియరూ నాయకులు కొయ్యల పుల్లయ్య ఎండీ రషీద్ కృష్ణ ముదిరాజ్, క్యాసరపు వెంకటయ్య బయ్య మల్లయ్య రేవల్లి రాజు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






## కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించే జాతీయ సెమినార్ కు ఆహ్వానం



**అగ్నిధారన్యూస్ హన్మకొండ**కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కేయూ సెనేట్ హాల్ లో ఫిబ్రవరి 16,17 తేదీలలో " భారతదేశంలో సరళీకరణ అనంతరం జన రంజక విధానాలు"అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ సెమినార్ కు రావలసిందిగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, ప్రొఫెసర్ కంచ ఐలయ్య, వీక్షణం చీఫ్ ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ ను కాకతీయ యూనివర్సిటీ రాజానీతీ శాస్త్ర విభాగం అధ్యాపక బృందం కలిసి సెమినార్ కు సంబంధించిన బ్రోచర్లు అందించి సాధారంగా ఆహ్వానించారు.కాకతీయ విశ్వవిద్యాలయం లో రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ సెమినార్ లో విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, అధ్యాపకులు పెద్ద సంఖ్య లో హాజరు కాబోతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కె.యు.రాజనీతీ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకీనేని వెంకటయ్య,బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం క్రిష్ణ, అధ్యాపకులు డాక్టర్ వి.సత్యనారాయణ, డాక్టర్ డాక్టర్ పి.నాగారాజు, డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిత్య సేవ సంకల్పంతో బియ్యం పంపిణీ

**కన్నాల గ్రామంలో నిరుపేదలకు ఉచిత సహాయం**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** నిత్యము సేవ చేయాలనే సంకల్పంతో ప్రతిరోజు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కాసర్ల రాజేశ్వరి అలియాస్ బుజ్జక్క ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఉచితంగా బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ బూస శ్రావణి (ప్రదీప్) పుట్టినరోజు సందర్భంగా, కన్నాల గ్రామంలో నివసిస్తున్న నిరుపేద, వికలాంగ కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొదటి వార్డులోని పదిమంది పేద కుటుంబాలకు బియ్యం అందజేశారు.పండుగ వేళ తమకు సాయం చేసి ఆనందాన్ని పంచినందుకు బూస శ్రావణిప్రదీప్‌లకు లబ్ధిదారులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ, "ప్రార్థించే పెదవులకంటే సాయం చేసే చేతులు మిన్న" అనే మాటను ఈ సేవా కార్యక్రమం సార్థకం చేస్తోందని అన్నారు. సమాజంలో పేదల పట్ల మానవతా దృక్పథంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ముస్త్యాల గ్రామంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

**రోడ్డు ప్రమాద రహిత సమాజమే లక్ష్యం**

**సీఐ ప్రసాద్‌రావు**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రోడ్డు ప్రమాదాలను నియంత్రించి భవిష్యత్తులో ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా "అరైవ్‌అలైవ్" కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నిర్వహించారు.గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్‌రావు ఆదేశాల మేరకు టూ టౌన్ కానిస్టేబుళ్లు పూర్ణచందర్, ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలు, న్యాయపరమైన అంశాలపై గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కానిస్టేబుల్ (జ్యోతి) మాట్లాడుతూ, యుద్ధాల్లో కన్నా రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి నిర్లక్ష్యపు అలవాట్లే ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు.అవగాహన సదస్సులో ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం ప్రాధాన్యత, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రాణనష్టం, మైనర్లు వాహనాలు నడిపితే ఎదురయ్యే న్యాయపరమైన పరిణామాలపై గ్రామస్తులకు స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ముస్త్యాల గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ట్రాఫిక్ భద్రతపై అవగాహన పొందారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తుందని పోలీసులు హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పాతకోట తండా గ్రామానికి చెందిన కొర్ర కోశీటి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొర్ర రాజేష్ ద్వారా విషయం తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడువేల రూపాయ లు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాత్లవత్ ధర్మా నాయక్ గారు, ఉప సర్పంచ్ కాట్రావత్ గోపి వార్డు సభ్యులు కొర్ర శంకర్ తిరుపతి, నాయకులు కాట్రావత్ హుబ్లా నాయక్, రత్లవత్ పద్య నాయక్, రత్లవత్ మాన్సింగ్ నాయక్, కొర్ర లాలూ నాయక్, పాత్లవత్ శంకర్ నాయక్, మరియు తండా యూత్ పాత్లవత్ శ్రీనివాస్ యూత్ ప్రెసిడెంట్, పాత్లవత్ శ్రీను,కొర్ర రాము, తౌవురియ,కె సురేష్, డాకూ, రఘు, భాస్కర్, రాజు, రమేష్, గణేష్, గోపి, హరి,కె జయేందర్, లక్ష్మణ్, శ్రీను,కట్రావత్ భాస్కర్, పాల్తావత్ నరేష్, మలేష్, గణేష్, కొర్ర హరి, గణేష్, సిద్దు, పాల్గొన్నారు

## టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్ విడుదల

ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ పాసింజర్స్ వెహికల్స్.. టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్‌ను దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర రూ.5.59 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. నేటి నుంచి (జనవరి 13) బుకింగ్స్ ప్రారంభిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ సెగ్మెంట్‌లో హ్యుందాయ్ ఎక్స్‌టర్, నిస్సాన్ మాగ్నైట్, రెనో కైగర్, మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ వంటి కార్లతో ఇది పోటీ పడనుంది.టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్.. పంచ్.ఈవీని పోలి ఉంటుంది. కొత్త పంచ్‌లో ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్‌ను రీడిజైన్ చేశారు. డీఆర్ఎల్స్‌ను కొత్తగా తీర్చిదిద్దారు. స్పోర్టియర్ బంపర్స్, సరికొత్త అల్లాయ్ డిజైన్, కొత్త ఎల్‌ఈడీ టెయిల్ ల్యాంప్ క్లస్టర్ ఆకట్టుకుంటాయి. ఆటోమేటిక్ హెడ్‌ల్యాంప్స్, రెయిన్ సెన్సింగ్ వైపర్స్, రేర్ వాషర్ వైపర్స్‌ను ఇచ్చారు.

